RNI No. APTEL . 2008/26479 Postal Reg. No. R&D/RNP/HSE/897/2015-17: Date of Publication 5th of every month

# క్షత్రియప్రభ

తెలుగు మాస పత్రిక

# KSHATRIYA PRABHA

సంపుటి: 07 | సంచిక: 04 | హైదరాబాద్ | ఫిబ్రవరి 2015 | పేజీలు: 16 | వెల ₹. 10/-



ఇందులో ఏమున్నాయంటే...


- న అన్యః పంథా...
- ఇ-గవర్నెన్స్ ప్రాధాన్యత
- శంభో హర హర మహాదేవ...
- యువతలో ఆత్మ విశ్వాసం...


పరమేశ్వరుని కరుణా కటాక్షాలు అందరిపై ప్రసరించాలన్న ఆకాంక్షతో...


- Women to strengthen the foundation
- Kshatriyas - the governing community
- 7 Life hacks...
- Skills you need for a job...

॥ విద్యయామృత మశ్నుతే ॥

# KSHETRA

## CENTRE FOR EXCELLENCE IN EDUCATION

*" It is not unemployement that is the major problem, It is the question of un-employability that is the major crisis in this competitive arena "*

*- Dr. APJ Abdul Kalam*

- KSHETRA Coaching Institute's commitment is to deliver result oriented courses.
- We cover needful content to get employability.
- KSHETRA is destination for students looking for attitude correction and employable skills enhance.

## COURSES OFFERING

**Banks**

- SBI – POs & Clericals
- IBPS – POs & Clericals

**SSC (Staff Selection Commission)**

- CGL Tyre I & II (Combined Graduate Level Exams)
- Data entry and multi tasking
- Paramilitary forces exams

**English Language**

- Communication Skills
- Soft Skills
- Personality Development

**Defence Forces & Police**

- Army Navy & Airforce - written tests
- SI & Constable

**Finishing School for Graduates**

- CRT, Skills Enhancement Program (Aptitude, English & Interview skills)

**CDS (Combined Defence Services)**

- OTA (Office Training Academy)
- IMA (Indian Military Academy)

**HIGH LIGHTS of the Courses :**

- Short cut techniques without using formulas and minimum use of pen.
- Full time library facility with all kinds of study materials from different publishers.
- Computer lab facility with internet.
- Provides exhaustive and latest study material.
- Weekly tests, Grand tests, Online tests, Previous papers explanation.
- Eminent faculty (master trainers) with proven track record.
- Life time validity (Without any extra charge, you can utilize institute till you get the job).

**Plot No. 43, H.No. 8-2-248/1/7/43, Nagarjuna Hills, Panjagutta, Hyderabad - 500 082.**
**Email : kshetra.cee@gmail.com**

*Visit us for more details or call us at*
*Phone number :* **040-23355244, 99634 64949, 99494 79696**

# ఎడిటర్ వాయిస్

## బెంగళూరులో క్షత్రియ సమ్మేళన్



**కొ**త్త సంవత్సరంలో కొత్త కార్యక్రమాలతో వడి వడి అడుగులు వేసేందుకు అభివృద్ధి పథంలో ఫెడరేషన్ పయనించేందుకు కార్యాచరణ రూపొందించుకునే క్రియలో భాగంగా ఫిబ్రవరి 21, 22వ తేదీలలో కర్ణాటక రాజధాని సుందర బెంగుళూరు నగరంలో ఫెడరేషన్ పాలకమండలి, 8వ వార్షిక జాతీయ క్షత్రియ సమ్మేళన్ వైభవోపేతంగా జరుగనున్నాయి. జాతీయ స్థాయిలో అఖిల భారత క్షత్రియ సమాఖ్య (ఎఐకెఎఫ్) ఏర్పడి 8 సంవత్సరాలుగా క్షత్రియ సామాజిక వర్గాన్ని అభివృద్ధి పథంలోకి నడిపిస్తున్నది. ఇన్నేళ్ళుగా ఫెడరేషన్‌కు సహాయ, సహకారాలు అందించి వెన్నుదన్నుగా నిలిచిన క్షత్రియ సోదరి, సోదరులకు హృదయపూర్వక కృతజ్ఞతాభివందనలు. ఇప్పటివరకు భారతదేశ ఎల్లలకే పరిమితమైన ఫెడరేషన్ కార్యక్రమాలు ఇకనుంచి అంతర్జాతీయ స్థాయిలో విస్తరించనున్నాయని తెలియజేయటానికి సంతోషిస్తున్నాం. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలలో వివిధ వృత్తులలో, ఉద్యోగాలలో, వ్యాపారాలలో స్థిరపడిన క్షత్రియ వర్గం ఒకేతాటిపై నిలిచి మరింత బలోపేతమయ్యేందుకు దేశ విదేశాల నుంచి ఉత్సుకత ప్రదర్శిస్తున్నారు. ఇది ఒక శుభసంకేతం. ఇటీవల కాలంలో మారిషస్‌లో, ముంబయిలో ప్రవాస క్షత్రియ ప్రముఖుల సమావేశం జరగడం అందులో ఫెడరేషన్ కార్యక్రమాలకు తమ వంతు అండదండలు అందజేస్తామని సోదరులు ముందుకు రావడం హర్షణీయం.

ఈ నేపథ్యంలో బెంగళూరులో జరుగుతున్న రెండు రోజుల సమావేశాలు ప్రాధాన్యత సంతరించుకుంటున్నాయి. మొదటి రోజు 21వ తేదీ **బెంగళూరు విశ్వవిద్యాలయం సెంట్రల్ కాలేజ్** ఆవరణలో ఫెడరేషన్ పాలకమండలి సమావేశమై కీలక నిర్ణయాలు ఆమోదించనున్నది. ఆ మరునాడు 22వ తేదీ ఆదివారం ఉదయం నుంచి **జ్ఞానజ్యోతి ఆడిటోరియం**లో 8వ వార్షిక జాతీయ సమ్మేళన్ మొదలవుతుంది. సమ్మేళన్‌కు పంజాబ్, హర్యానా గవర్నర్ శ్రీ కప్తాన్ సింగ్ ముఖ్య అతిధిగా హాజరుకానున్నారు. విశిష్ట అతిథులుగా మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి శ్రీ దిగ్విజయ్ సింగ్, కేంద్ర పౌరవిమానయాన మంత్రి శ్రీ పి. అశోక్ గజపతిరాజు, కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ సిద్ధరామయ్య అతిధ్య నిర్వహణ కమిటి అధ్యక్షులు శ్రీ చిన్నస్వామి రాజు సమ్మేళన్‌లో పాల్గొననున్నారు. ఐదు దక్షిణాది రాష్ట్రాల నుంచి ఉత్తర భారతంలోని అన్ని రాష్ట్రాల నుంచి రెండువేల మందికి పైగా ప్రతినిధులు సమ్మేళన్‌కు హాజరు కానున్నారు. క్షత్రియ రాజ్‌పుట్ వర్గాలు ఐక్యమై కార్యక్రమాలను నూతన పంథాలో నడిపించేందుకు వారి వారి సహాయ సలహాలను అందిస్తారు. ఈ సందర్భంగా క్షత్రియ సామాజిక వర్గ సేవా కార్యక్రమాలకు చేదోడు వాదోడుగా నిలిచి ప్రోత్సహించిన విశిష్ట వ్యక్తులను సమ్మేళన్‌లో సత్కరించుకోవటం మన విధి. రెండు రోజుల పాటు నిర్వహించే ఈ పండుగలో పాల్గొనే ప్రతి ప్రతినిధికి పాలకమండలి సభ్యులకు వసతి, రవాణా, భోజన ఇతర సదుపాయాలను సమ్మేళన్ నిర్వహక కమిటీ కల్పిస్తున్నది. ఈ సమ్మేళన్‌లో క్షత్రియ సామాజిక వర్గీయులు అధిక సంఖ్యలో పాల్గొని ఫెడరేషన్‌కు ఆర్థిక పరిపుష్టి కలిగించడంతో పాటు మరింత బలోపేతం చెయ్యాలని ఎఐకెఎఫ్ అధ్యక్షునిగా 'క్షత్రియ ప్రభ' ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.





# వినయ విధేయతలు

**నే**టి తరాన్ని పట్టి పీడిస్తున్న దుర్గుణాల్లో అత్యంత ముఖ్యమైనవి గర్వాహంకారాలు. మానవాళికి గతంలో ఎన్నడూ లభించని విధంగా భోగభాగ్యాలు, సుఖ సౌఖ్యాలు లభిస్తున్నాయి. ధనార్జన విపరీతంగా పెరిగింది. జీవితం విలాసవంతం అయ్యింది. వీటితో పాటు గర్వాహంకారాలు కూడా కొండంత పెరిగాయి. గోరంత తెలిసి ఉన్నా కొండంత తెలిసిందని విర్రవీగడం, ఎదుటి వారిని చులకనచేసి మాట్లాడడం, అసభ్య, పరుష పదజాలంతో దూషించడం సర్వ సాధారణమైపోయింది. మానవాళిలో వినయ, విధేయతలు, వినమ్రత మచ్చుకైనా కనబడడంలేదు. మనిషికి గర్వం పనికిరాదు. అణుకువలోనే అందం ఉంది. భగవంతుడు మెచ్చని దుర్గుణం గర్వం. పరిస్థితులను అర్థం చేసుకోకుండా కొందరు అన్నివేళలా మిడిసిపడుతుంటారు. అందరినీ ఎదిరించగలమని దర్పాన్ని ప్రదర్శిస్తుంటారు. శత్రువులు బలంగా ఉన్నప్పుడు తనను తాను తగ్గించుకొని మిడిసిపడుతుంటారు. శత్రువుల బలంగా ఉన్నప్పుడు తనను తాను తగ్గించుకొని మిడిసిపడుతుంటారు. అంధరినీ ఎదిరించగలమని దర్పాన్ని ప్రదర్శిస్తుంటారు. శత్రువులు బలంగా ఉన్నప్పుడు తనను తాను తగ్గించుకొని, తదనంతరం తలెత్తుకు తిరగడం వివేకపూరితమైన చర్య. జీవితంలో ఎదురయ్యే కష్ట నష్టాలు కూడా మనకు శత్రువులే.

కష్ట నష్టాలు, ఆందోళనలు ప్రతీ ఒక్కరి జీవితంలోనూ తప్పవు. చీకటి వెనుకే వెలుగు, రాత్రి వెనుక పగలు వలె కష్టం తర్వాత సుఖం రావడం ప్రకృతి సిద్ధం అని తెలుసుకోవాలి. కష్టాలు వచ్చినప్పుడు ఎదిరించి నిలవగలిగే శక్తి అవసరం. తమ శక్తి సామర్థ్యాలను గ్రహించి గర్వాహంకారాలను విడిచిపెట్టి, అణిగి మణిగి ఉండగలిగితే మేలు జరుగుతుంది. జీవితంలో ఆనంద పరిమళాలు విరజిమ్ముతాయి. అట్లా కాక తగినంత శక్తి సామర్థ్యాలు లేకపోయినా కష్టాలకు, ప్రతికూల పరిస్థితులలో ఎదురు నిలిస్తే వినాశనం ఖాయం. ఎదుటివారి గొప్పదనాన్ని తెలుసుకోకుండా అయిన దానికి, కానిదానికి అహంకారం ప్రదర్శించడం. ఎదుటివారు తనకంటే అల్పులని భావించి మిడిసిపడడం తీవ్ర నష్టం కలిగిస్తుంది. వినయ విధేయతలు మనిషికి అందానిచ్చే ఆభరణాలు, అందుకే ఏమీలేని ఆకు ఎగిరెగిరి పడ్తుంది. అన్నీ వడ్డించిన అరిటాకు అణిగి మణిగి ఉంటుందని అంటారు.

**-నందిరాజు**


ఎడిటర్
పి. రాఘవరాజు
✆ : 98499 91919
ఎగ్జిక్యూటివ్ ఎడిటర్
నందిరాజు రాధాకృష్ణ
✆ : 98481 28215
ఎడిటోరియల్ బోర్డు సభ్యుడు
ఐఎస్ఎన్ రాజు
✆ : 96766 86158
పబ్లికేషన్స్ కన్సల్టెంట్
కె.రఘురామరాజు
✆ : 98493 50555




*అదృష్టమంటే అవకాశాన్ని సంసిద్ధత ఢీకొన్న క్షణం.*

# మహా శివరాత్రి

మన పండుగలన్నీ తిధులతోను, నక్షత్రాలతోను ముడిపడి ఉంటాయి. కొన్ని పండగలకు తిధులు, మరికొన్ని పండగలకు నక్షత్రాలు ప్రధానమవుతాయి. ఈ లెక్కన శివరాత్రి మాఘ బహుళ చతుర్దశి నాడు వస్తుంది. దీనిని మహా శివరాత్రి అంటారు. అలాగే ప్రతి నెల వచ్చే దానిని మాస శివరాత్రి అని అంటారు. ప్రతి నెల అమావాస్య ముందు రోజు త్రయోదశి, చతుర్దశి కలిసి ఉన్న రోజును మాస శివరాత్రిగా చెప్తుంటారు. శివరాత్రి రోజున ముఖ్యంగా పాటించాల్సిన అంశాలు రెండు ఉన్నాయి. అవి ఒకటి పగటి పూట ఉపవాసం ఉండటం. రెండు ఆ రోజు రాత్రి జాగరణ చెయ్యడం. మహా శివరాత్రి ఒకవేళ మంగళ వారం రోజున వస్తే దానికున్న విశేషం చెప్పలేనిదని ధర్మ సింధువు మాట. ఇక పూజల సంగతి. శివనామస్మరణం ఎంతో ప్రధానం. శివరాత్రి రోజున చెయ్యవలసిన వాటిని శ్రీనాథ మహా కవి తన శివరాత్రి మహత్యం కావ్యంలో ఇలా వివరించాడు.

ఆరోజు జాగరణ చేస్తే అది ప్రజాపత్య వ్రత ఫలాన్ని ఇస్తుందన్నారు. అలాగే ఆ రాత్రి నాలుగు జాములలో అవధానపరులై శివ అర్చన చెయ్యాలి. ఈ వ్రతం చెయ్యటానికి అన్ని కులాల వారూ అర్హులే. ఈ వ్రతం వల్ల మహా పాతకాలన్నీ పోతాయి. మహా శివరాత్రి రోజున అర్ధరాత్రి 12 గంటలను శివలింగం ఉద్భవ కాలం అని అంటారు. ఆ సమయంలో రుద్రాభిషేకం, పంచాక్షరి మంత్ర జపం చెయ్యడం మంచిది. శివుడు జ్యోతి స్వరూపుడై లింగ రూపంలో దర్శనమిచ్చే పవిత్ర పర్వదినం. ఇక పూజల సంగతి శివనామ స్మరణం ఎంతో ప్రధానం.



మహాశివరాత్రి ప్రశస్తమైనది. ప్రతీ ఏటా మాఘ బహుళ చతుర్ధశి నాడు చంద్రుడు శివుని జన్మనక్షత్రమైన ఆరుద్ర యుక్తుడైనపుడు వస్తుంది. శివుడు ఈ రోజే లింగాకారంగా ఆవిర్భవించాడని శివపురాణంలో ఉన్నది. ఆరోజు శివభక్తులు తెల్లవారుజామున లేచి, స్నానం చేసి పూజలు చేసి, ఉపవాసం ఉండి రాత్రి అంతా జాగరణము చేసి మరునాడు భోజనం చేస్తారు. రాత్రంతా శివపూజలు, అభిషేకములు, అర్చనలు, శివలీలా కథాపారాయణం జరుపుతారు. అన్ని శివక్షేత్రాలలో ఈ ఉత్సవం గొప్పగా జరుగుతుంది. ద్వాదశి జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహా క్షేత్రంలో మహా శివరాత్రిన బ్రహ్మోత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. మల్లిఖార్జున స్వామి ఆలయంలో నిత్యహోమబలిహరణలు, శ్రీస్వామి వారికి విశేష అర్చనలు, అమ్మవారికి నవా వర్చనలు, రుద్ర హోమం, చండీ హోమం వంటి పూజలను నిర్వహిస్తారు. పంచభూత లింగాల్లో వాయులింగ క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతాయి. అదేమాదిరి విజయవాడ, వేములవాడ ఆలయాల్లో ఈ మహాపర్వదినాన అశేష సంఖ్యలో భక్తులు హాజరై శివార్చనలు చేస్తారు. ఈ సంవత్సరం ఈ మహాపర్వ దినం ఫిబ్రవరి 17వ తేదీ, మంగళవారం అవుతున్నది.

అమావాస్య కలియుగానికి ప్రతీక. కలియుగం అజ్ఞాన అంధకారాలకు నెలవు. ఈ అజ్ఞాన అంధకారాలను ప్రాలదోలుతూ మహేశ్వరుని అవిర్భావమే మహా శివరాత్రి. శివరాత్రి దినాన శివుని ''లింగోద్భవ మూర్తి'' లేదా "జ్యోతిర్లింగరూపం"లో పూజిస్తారు. లింగం తేజో రూపం. దీనికి ఆది, అంతం లేదు. నిర్గుణుడూ, అరూపుడూ అయిన ఆ తేజోమూర్తి రూపమే లింగం. శివరాత్రితో సంబంధించిన ఎన్నో కథలు ఉన్నాయి. శివోభావం, లింగోద్భవం, శివతాండవ ద్యం, కాలకూట సేవనం, బిల్వ పత్రాల యొక్క గొప్పతనాన్ని చెప్పే వేటగాని కథ తదితరులు. మహాభారతం శాంతిపర్వంలో భీష్ముడు అంపశయ్య మీద ఉండగా చేసిన ధర్మప్రసంగాలలో చిత్రభాను మహారాజు చేసిన మహాశివరాత్రి దీక్ష గురించి వివరించాడు. మాఘ మాసంలో పద్మాలగవ రాత్రి అయిన అమావాస్య ఎంతో ప్రీతివంతమైనది. ఈరోజున బిల్వ పత్రాలతో పూజ చేస్తే చాలు. ఉపవసించడమే ఎన్నో స్నానాలు, దానాలు, పూజా, నైవేద్య సమర్పణలకన్న గొప్ప ఫలితాన్ని ఇస్తుంది.

ఉపవాసముండి, రాత్రి నాల్గురఝాములలో శివాభిషేకం చెయ్యాలి. మొదటిఝాము పాలతోనూ, రెండవఝామూ పెరుగుతోనూ మూడవ ఝాము నెయ్యితోనూ, చివరిఝాము తేనేతోనూ చేస్తే ఎంతో ఫలితం ఇస్తుంది. మర్నాడు ఉదయాన, సాధువులకు ఆహారం ఇచ్చి, పూజా కార్యక్రమాలను పూర్తి చేసుకొని తర్వాత ఉపవాసం ముగించాలి. రాత్రంతా జాగరణ చేసి, ఉపవాసముండి, శివ సహస్రనామ స్తోత్రం, శివ పంచాక్షరీ స్తోత్రం, శివాష్టకం, లింగాష్టకం, బిల్వాష్టకం, మృత్యుంజయ స్తోత్రం, మృత్యుంజయ శివ శతకం, శివాతండవ స్తోత్రం, చంద్రశేఖరాష్టకం, మనీషాపంచకం, రుద్రం, నమకం, చమకం ఇవన్నీ జరిపిస్తారు మహాశివుని గురించే! మన పుణ్య భారతావనిలో ద్వాదశ జ్యోతిర్లింగాలు వెలిశాయి. రామనాథ ఆలయం (రామేశ్వరం), మల్లికార్జునేశ్వర ఆలయం (శ్రీశైలం), భీమశంకరం (డాకిని పూణే సమీపంలో), త్ర్యంబకేశ్వరాలయం (నాసిక్), గుస్మేశ్వర ఆలయం (ఔరంగాబాద్), ఓంకారేశ్వరాలయం (అమలేశ్వర్), సోమనాథ్ ఆలయం (సోమనాథ్), నాగనాథ ఆలయం (దారుకావనం), మహాకాళేశ్వర ఆలయం (ఉజ్జయిని), కేదరేశ్వరాలయం (కేదారనాథ్), కాశి విశ్వనాథ ఆలయం (వారణాసి), వైద్యనాథ ఆలయం (జైసిద్), ఇవిగాక అసంఖ్యాకంగా శైవక్షేత్రంలో మహాశివరాత్రి వైభవోపేతంగా నిర్వహిస్తారు.

శివరాత్రి పర్వదినాన కాని, కార్తీక మాసంలో కాని మహా శివునికి 24 రకాల అభిషేకాలు చేసి భక్తులు తరిస్తారు. ఆయనకు అభిషేకాలు చేయడంవల్ల ఒక్కొక్క ప్రయోజనం ఉందని పెద్దలు చెబుతారు.

గరిక నీటితో శివాభిషేకం చేస్తే నష్టపోయిన ద్రవ్యాన్ని తిరిగి పొందుతారు. నువ్వుల నూనెతో అభిషేకించిన అపమృత్యువు నశిస్తుంది. ఆవు పాల అభిషేకం సర్వ సౌఖ్యాలను ప్రసాదిస్తుంది. పెరుగుతో అభిషేకించిన బలము, ఆరోగ్యము, యశస్సు లభిస్తాయి. ఆవు నేయితో అభిషేకించిన ఐశ్వర్య ప్రాప్తి కలుగుతుంది. చెరకు రసంతో అభిషేకిస్తే ధన వృద్ధి కలుగుతుంది. మెత్తని చక్కెరతో అభిషేకిస్తే దుఃఖ నాశనం కలుగుతుంది. మారేడు బిల్వదళ జలంతో అభిషేకం చేస్తే భోగభాగ్యాలు కలుగుతాయి. తేనెతో అభిషేకించిన తేజోవృద్ధి కలుగుతుంది. పుష్పోదకంతో అభిషేకిస్తే భూలాభం కలుగుతుంది. కొబ్బరినీటితో అభిషేకం సకల సంపదలను కలిగిస్తుంది. రుద్రాక్ష జలాభిషేకం వలన సకల ఐశ్వర్యములు పొందగలుగుతారు. భస్మాభిషేకంచేత మహా పాపాలు నశిస్తాయి. గంధోదకంతో అభిషేకిస్తే సత్పుత్ర ప్రాప్తి కలుగుతుంది. బంగారపు జలాభిషేకము వలన ఘోర దారిద్ర్యం తొలగిపోతుంది. సాధారణ జలంతో అభిషేకిస్తే పోగొట్టుకున్నవి తిరిగి సమకూరుతాయి. అన్నంతో అభిషేకం వలన అధికార ప్రాప్తి, మోక్షము, దీర్ఘాయువు లభిస్తాయి. ద్రాక్షా రసంతో అభిషేకం వలన ప్రతి ప్రయత్నంలో విజయం లభిస్తుంది. ఖర్జూర రసంతో అభిషేకం వలన శత్రుహానిని హరింప జేస్తుంది. నేరేడు పండ్ల రసంతో అభిషేకించిన వైరాగ్య సిద్ధి లభిస్తుంది. కస్తూరి కలిపిన నీటితో అభిషేకం చేస్తే చక్రవర్తిత్వం లభిస్తుంది. నవరత్నోదకంతో అభిషేకం ధాన్యం, గృహం, గోవృద్ధిని కలిగిస్తుంది. మామిడి పండ్ల రసంతో అభిషేకం దీర్ఘ వ్యాధుల నుండి విముక్తి కలిగిస్తుంది. పసుపు నీటితో అభిషేకం సర్వమంగళప్రదం.

◆



వృద్ధాప్యం అంటే పని చేయలేకపోవడం కాదట. పని చెయ్యాని లేకపోవడమట.

# మంచి విద్య మినహా మరో మార్గం లేదు

'విద్' అనే ప్రాతిపదికకు 'య' చేరిస్తే విద్య అయింది. 'విద్' అనే మాటకు తెలిసికొనుట అని 'య' అంటే, మనకి తెలియని సంగతి తెలియజేసేది, విద్య అని స్ఫురింపకమానదు. చీకటి కాంతినిచ్చేదే విద్య చీకటిలో అజ్ఞానానికి, అవిద్యకీ ప్రతీక. కాంతి విద్యకీ విజ్ఞానానికి నిదర్శనం. అజ్ఞాన మహాతిమిరాన్ని పారదోలే బ్రహ్మాస్త్రమే విద్య.

ఆదిలో ఋషి సంప్రదాయంలో విద్యార్థులు అనేక విద్యలు నేర్చుకునేవారు. వారివారి అభిరుచిని బట్టి అప్పుడు విద్య 18 భాగాలుగా విభజించారు. 4 వేదాలు, 6 వేదాంగాలు, పురాణ, న్యాయ మీమాంస ధర్మ శాస్త్రాదులు, ఉప వేదాలు నాలుగు, ఆయుర్వేద ధనుర్వేద గాంధర్వవేద అర్థవేదాలు. వెరసి అష్టాదశ మహా విద్యలుండేవి. వీటిలో నేడు మన ప్రపంచంలో కళాశాలల్లో నేర్చే చదువులన్నీ నిబిడీకృతమై ఉన్నాయి. మనిషిని అసత్యంలోంచి సత్యంలోకి, మృత్యువు నుండి అమృత్యుమార్గంలోకి, అజ్ఞానంలోంచి జ్ఞానంలోకి, దుఃఖం నుంచి సంతోషానికీ, చీకటి నుండి వెలుగులోకి నడిచేది, నడిపే మార్గం చూపేది విద్య. ఈ విద్య రెండు రకాలు. బాహ్య విద్య, బ్రహ్మ విద్య. బ్రహ్మవిద్య మానవుని ఆత్మోన్నతికి దారిచూపుతుంది. బాహ్య విద్య ఘనం అయితే అదే బ్రహ్మ విద్యలోకి దారితీస్తుంది. భారతీయదృక్పథంలో బ్రహ్మ విద్యకు ఎనలేని గౌరవముంది. ఎందుకంటే ఇది లభించడం చాలా కష్టం కాబట్టి. ప్రహ్లాదుడు, నచికేతుడు, ధ్రువుడు మొదలైన బాలురు తమ విజ్ఞానంతో తపోనిష్ఠులైన మహర్షుల సైతం ఆశ్చర్యచకితులను చేయటమే కాదు, వారిచేత మన్ననలు కూడా పొందగలిగారు. అయితే ఇట్టి జ్ఞానులు జనసంఖ్యలో పోలిస్తే చాలా తక్కువే అని చెప్పాలి.

ఎక్కువమంది బాహ్యవిద్యకే ప్రాధాన్యతనిచ్చారు. ఆది కవియైన వాల్మీకి ఏ గురువు వద్ద విద్య నేర్చుకోలేదు. అతడికి తెలిసిందొక్క విలువిద్యే. ఆ విలువిద్యే అతడికి జీవనాధారమైనది. దేశ రక్షణకికూడా విలువిద్యే మూలాధారం. అందుకే స్త్రీ పురుషులు విలువిద్య నభ్యసించారు. కైక, సత్యభామవంటి వీరనారీమణులను గుర్తుతెచ్చుకోవాలి. ఆకాలానికి అవసరమైన రాజనీతి అస్త్రశస్త్ర ఆర్థిక శాస్త్రాది విద్యలానాడు అభ్యసించేవారు. భారతకాలంనాటికి తాను నేర్చుకోదలచిన విద్యను ఏదోవిధంగా నేర్చుకునేందుకు పాటుపడ్డ వ్యక్తులు మనకు గోచరిస్తారు. మృతసంజీవని విద్యను నేర్చుకోవటానికి కచుడు పడ్డపాట్లు, పరశురాముడివద్దకు కర్ణుడు అస్త్ర విద్యను నేర్చుకోవటానికి పడ్డ అగచాట్లు, గురుదక్షిణంగా తన బొటనవ్రేలునే కోసి ఇచ్చిన ఏకలవ్యుడు, మనకెన్నో లోతైన విషయాలను తెలియజేస్తాయి. ఏకలవ్యుడి విషయాన్ని చూస్తే గురువు పక్షపాతం చూపడం ఆనాడే ప్రారంభమైందా అన్న అనుమానం కలుగకపోదు. ఇందువలన తేలిందేమిటంటే అనాది నుండి మానవుడు సన్మార్గానికి చేసే మహాయాత్రతతో విద్య అనే కర్రని ఊతం చేసుకోవడానికి ప్రయత్నిస్తూనే ఉన్నదని తెలుస్తోంది.

ఆనాడు గురుకులాలు ఉండేవి. రాజుబిడ్డ అయినా గర్భ దరిద్రుడి బిడ్డ అయినా గురువు దగ్గరకి పోయి 13 సంవత్సరాలు విద్యనభ్యసించి తిరిగి ఇంటికి రావల్సిందే. శిష్యుడికి విద్యాబోధనతోపాటు అతటి పోషణకూడా గురువుదే బాధ్యత. గురువు ధనవంతుడై అంత భారాన్ని మోసేవాడా? కాదు. మరునాటికి కొంత ధాన్యం మిగుల్చుకుంటే పాపం అనివారు భావించేవారు. శిష్యుడు యాచనచేసి కడుపు నింపుకోవడం కూడకద్దు. ఇందుచేత శిష్యుడికి బాధ్యతతెలియటమేకాక అహంకారం నశించటానికి అవకాశం కూడ ఉండేది. ఆ రోజుల్లో బాలురకు విద్య నేర్పడంలోని బాధ్యతను సమాజం ప్రభుత్వం, గురువు సమానంగా భరించేవారు.

ఈనాటి చదువులు ఏవో రెండు అక్షరాలు నేర్పుతున్నాయి. జీవనాధారానికి డిగ్రీలనివ్వగల్గుతున్నాయి. ఏదో చదువుతున్నారు. ఎలాగో బ్రతుకుతున్నారు. ఈ చదువు మనసుదాకా వెళ్ళటంలేదు. ఈ చెవితో విని ఆ చెవితో వదిలేస్తున్నారు. ముక్కున బట్టుకొని పరీక్షల్లో వదిలేస్తున్నారు. మార్కులు ఎక్కువ వచ్చినవారూ, తక్కువ వచ్చినవారూ నేర్చుకొన్నదేమిటో చెప్పలేరు. ఎక్కడ చూసినా విద్యార్థుల ఆవేశాలు, ఆందోళనలు, ఆగ్రహాలు, అల్లర్లు, అరాచకాలు, అన్యాయాలు, ఆక్రందనలు, హింసాత్మకచర్యలు, హీనమైన జీవితాన్ని గడపటాన్ని సిగ్గుపడడం లేదు ఎందుచేత? శాంతియుతంగా సమస్యలను పరిష్కారం చేసుకొనే ఓరిమి కొరవడుతోందెందుకని? ఈ ప్రశ్నలన్నిటికీ కారణాలు రకరాలుగా ఉంటాయి. దానికి జవాబు మంచి విద్య ఒక్కటే! ఈ మంచి విద్యను ఎలా సాధించుకోగలుగుతాం? పిల్లలకు బుద్ధుల నేర్పవలసిన ఆచార్యుల ప్రవర్తన ఎలా ఉంటోంది? తల్లిదండ్రుల బాధ్యత ఎంతవరకు? కాపీలు కొట్టడానికి, ప్రశ్నపత్రాలు సంపాదించుకోవటానికి, మార్కులు వేయించుకోటానికి, ఏర్పాట్లు పెద్దలు, గురువులూ కలిసే చేస్తున్నారే!

మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కాలంలో, దేశభక్తి గల నాయకులుండి, వారే రాజకీయనాయకులుగా మారి, దేశాన్ని అభివృద్ధి పథంలోకి నడిపించారు. కాని ప్రస్తుతం, మన దేశంలో రాజకీయనాయుకులు, చెట్టుకు పట్టే కాయ పురుగు చీడ లా తయారై యువత కష్టార్జితాన్ని, స్వలాభంగా మార్చు కొంటున్నారు. దేశాన్ని నాశనం చేస్తున్నారు. అభివృద్ధి చెందిన అమెరికా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్ మొదలైన దేశాలు మన "భారత దేశాన్ని", "అత్యంత ప్రాముఖ్యం గల దేశం"గా గుర్తిస్తున్నాయి. కానీ, అటువంటి ఈ తరుణంలో, దేశ రాజకీయం యువతను, దేశాన్ని అణగదొక్కుతున్నాయి. అవినీతి, రాజకీయం కుళ్ళి, కంపుకొట్టుతున్నది. భారతీయ యువత రాజకీయాలలో తప్పక పాలుపంచుకోవాలిసిన సమయం వచ్చింది. యువతలో కొందరు రాజకీయ ప్రవేశం చేయాలి. మిగిలిన యువత రాజకీయాల్ని ప్రభావితం చేయాలి.

ఎలాగోలాగ ధన సంపాదనే ముఖ్యంగా మహా ప్రవాహంలో కొట్టుకుపోతున్నారు. ఆధునిక సౌకర్యాలకోసం, ఆడంబరాలకోసం విచక్షణలేకుండా వ్యవహరిస్తున్నారు. ఈ రకమైన ఉప్పెనను సంఘం తట్టుకునేదెలా! సన్మార్గం గలవాడు పూచికపుల్లలా తయారవుతున్నాడు. మంచికి గుర్తింపు లభించేదెలా? అన్ని చెడులకీ విరుగుడు మంచి విద్య. ఈ స్థితి మనదేశానికి పరాయిపాలనవల్ల వచ్చిపడింది. నిశ్చలంగా పారే భారతీయ సంస్కృతి వాహినికి అన్యపాలనవలన ఇసుకమేటలు ఏర్పడ్డాయి. ప్రవాహగతి మారింది. కొన్నాళ్ళు మనింట్లో ఎవరో కాపురం చేసి ఇల్లంతా పాడు చేసి పోయారు. మళ్ళీ ఇంటిని శుభ్రం చేసుకోవాలి. కొంతకాలం పడుతుంది. తప్పదు. విసిగిపోకూడదు. ఓర్పుగా నేర్పుగా మనింటిని మనం శుభ్రపరచుకోవాల్సిందే. వాళ్ళు చేసిపోయిన మార్పులేవైనా మంచివిగా అన్పిస్తే ఉంచుకోవటంలో తప్పులేదు.

ఈ కార్యక్రమం చిన్నపిల్లల నుంచి ప్రారంభించడం అన్ని విధాలా మంచిది. అంటే ప్రాథమిక విద్య నుంచీ విద్యార్థులలో మార్పుతేవాలి. చిన్నచిన్న పిల్లలు ఈనాడు ఎన్ని పుస్తకాలు మోసుకొనిపోతున్నారో అని సరస్వతీదేవి కళ్ళు చెమర్చుకొని చూస్తోంది. చిన్న పిల్లలకు ముందు నేర్పవలసింది సబ్జెక్ట్ కాదు. దేశభక్తి, సత్యం, శౌర్యం, దయ, వినయం వంటి ఉన్నత గుణాలని నేర్పించాలి. ఈ విషయాలు కూడా పిల్లలస్థాయికి దిగివచ్చి వారితోపాటు ఆడుతూ పాడుతూ వారి హృదయాలలో నాటుకునేలాగా చెప్పాలి. ఇలా చేస్తే మంచిది. ఇలా చేయటం తప్పు అని నేర్పితే చిలకపలుకులలాగా వల్లిస్తారు కాని మనసుకు పట్టించుకోరు. హితోపదేశం వంటి చిన్న కథలతోనే మొద్దుబుర్ర వంటి వారిని పండితులని చేయవచ్చునని మన పూర్వీకులు నిరూపించారు. పావులూరి మల్లన్న గణితం చక్కగా సులభపద్ధతిలో చెప్పారు. గణితం కూడా పొడుపు కథలు. చమత్కార కథలతో జోడించి చెపితే పిల్లలు మేధస్సు పదునెక్కే అవకాశం ఉండి, వారికి నేర్చుకోటానికి సరదాగా ఉంటుంది. ఎక్కాలు బట్టీపట్టాలంటే మొహం చిట్లించుకుంటారు.

*(తరువాయి భాగం 15వ పేజీలో)*



*తెలియని విషయాన్ని తెలిసినట్లుగా ఎప్పుడూ నటించకూడదు.*

# WOMEN... YET TO STRENGTHEN THE FOUNDATION..



Ch Vasundhara Rani,
College of Law for Women,
AMS, Hyderabad

*"To call woman the weaker sex is a libel; it is man's injustice to woman. If by strength is meant brute strength, then, indeed, is woman less brute than man. If by strength is meant moral power, then woman is immeasurably man's superior. Has she not greater intuition, is she not more self-sacrificing, has she not greater powers of endurance, has she not greater courage? Without her, man could not be. If nonviolence is the law of our being, the future is with woman. Who can make a more effective appeal to the heart than woman?"*

**Mahatma Gandhi**

[To the Women of India (Young India, Oct. 4, 1930]"

The early twenty century, it was the rise of the National Movement under the leadership of Mahatma Gandhi who was in favor of removing all the disabilities of women. At the same time, Raja Ram Mohan Rai, Iswar Chandra Vidyasagar and various other social reformers laid stress on women's education, prevention of child marriage, withdrawals of evil practice of sati, removal of The National Movement and various reform movements paved the way for their liberations from the social evils and religious taboos. In this context, Hindu Widow Remarriage Act' 1856, the Child Restriction Act, 1929, Women Property Right Act, 1937 etc.

After then, the independence of India, the constitution makers and national leaders strongly demand equal social position of women with men. Today we have seen the women occupied the respectable positions in all walks of the fields. Yet, they have not absolutely free some discrimination and harassment of the society. A few number of women have been able to establish their potentialities. From early twenty centuries (national movement) their statuses have been changed slowly and gradually.

Women constitute almost 50% of the world's population, but India has shown a disproportionate sex ratio whereby female population has been comparatively lower than males. As far as their social status is concerned, they are not treated as equal to men in all the places. In the Western societies, the women have got equal right and status with men in all walks of life. But gender disabilities and discriminations are found in India even today. The paradoxical situation has such that she was sometimes concerned as Goddess and at other times merely as slaves. Legal empowerment is about strengthening the capacity of all people to exercise their rights, either as individuals or as members of a community.

It's about grassroots justice – about ensuring that the law is not confined to books or courtrooms, but rather is comprehensive and available to ordinary people. Legal empowerment work is being done all across the world, under differentguises: as legal empowerment per se, as access to justice, poverty reduction, women's human rights, governance, the environment and civil society, among others. It is done on an adhoc manner, and there is relatively little coordination. There are significant opportunities further develop the field, and to make it more evidence-based. Though participation of women in the legal profession has grown in the recent years, women were not given equivalent power and opportunities. Less frequently given the opportunity to move onto the occupational fast track, women face subtle but often self-perpetuating cycles of gender bias that limit their career choices. In terms of government policies on women's education, it was observed that while there is no explicit discrimination by gender in most places, neither is there a real commitment to provide sustainable programs for women. Thereis such a perceived gap between the rhetoric and policies of decision makers that many of the women considered the policies as simply paying "lip service" to women's concerns. Even in developed countries, the proportion of resources that is being allocated to women's needs, is small considering the many diverse needs of the women. The fact that any of the decision makers are men also contains their appreciation of their needs.

Backwardness or subordination of women can be traced back to some reasons. The reasons are that of various forms of social and psychological control, their economic dependence on men, and the internal pressure of women-group itself. The concept of empowerment flows from the power. It is vesting where it does not exist or exist inadequately. Empowerment of women would mean equipping women to be economically independent, self-reliant, have positive esteem to enable them to face any difficult situation and they should be able to participate in development activities. The empowered women should be able to participate in the process of decision making. In India, the Ministry of Human Resource Development (MHRD- 1985) and the National Commission for Women(NCW) have been working to safeguard the rights and legal entitlement of women.

The 73rd &74th Amendments (1993) to the constitution of India have provided some special powers to women that for reservation of Today we have seen women chief ministers, women president, different political parties leader, well establish businessmen etc.,Women are also involving in human development issues of child rearing, education, health, and gender parity. The economic empowerment of women is being regarded these days as a sine-quo-non of progress for a country; hence, the issue of economic empowerment of women is of paramount importance to political thinkers, social Educational attainment and economic participation are their key constituents in ensuring the empowerment of women. Educational attainment is essential for empowering women in all spheres of society, for without education of comparable quality and content given to boys and men, updated with existing knowledge and relevant to current needs, women will be able to have access to well-paid formal sector jobs and advance with men. The economic empowerment of women is a vital element of strong economic growth in any country. Empowering women enhance their ability to influence change and to create a better society.

"Happiness is not the absence of problems; it's the ability to deal with them." -Steve Maraboli (Life, the Truth, and Being Free)

Women as a motherhood of the nation should be strong, aware and alert; and mother with child is the future of the nation. Formulating strategies and initiating processes to bring women into the mainstream. It is abundantly clear that there can be no development unless their needs and interests are fully taken into account. To protect and safeguard the rights of women. To give the much needed impetus to the holistic development of women and children. For advancement of women and children all these efforts are directed to ensure that women are empowered both economically and socially and thus become equal partners in national development along with men. ◆



Originality is nothing but judicious imitation

# KSHATRIYAS – THE GOVERNING COMMUNITY

The term Kshatriya comes from 'kshatra'. The word "Kshatriya" is derived from the words for "power" and "ruler." This later gave rise to the idea of kingship. A Kshatriya is a ruler or warrior. Kshatriyas have held power for centuries in India. The origins of the caste system can be found in the holy texts of Hinduism, known as the vedas. According to the vedas, every citizen has a different varna, or caste. Originally, someone's varna would have been based upon actions in life, but the varnas eventually became hereditary, solidifying a rigid stratified system which endured for centuries. The caste system may have provided everyone a place in Indian society, but it did not allow for social mobility and flexibility, and many 20th century Indians considered it to be very discriminatory.



Members of this caste have traditionally ruled over communities and Indian society. Ideally, a Kshatriya ruler would have been just and merciful, governing the community with inherent ruling qualities granted by his varna. It was also common for children born into the Kshatriya caste to be extensively educated in statecraft and history, to ensure that they would make sound rulers.

The warrior and kingly class in the ancient class system of India was the Kshatriyas, second in the social hierarchy only behind the Brahmins. They shouldered the great burden of protecting and ruling. Because of their elevated function in Indian society, they were always allied with Brahmins. The importance of the rulers was symbolized by wearing sacred threads, which marked them as twice born. Their first birth is physical, the second spiritual.

Kings usually belonged to this caste and it was considered their duty (dharma) to acquire a knowledge of weapons in addition to cultivating their aptitude for command and good governance. The science of weaponry (dhanurveda) was one of the 13 branches of learning which every educated kshatriya male was expected to study. Both the king's suite and the army were naturally recruited from among this caste but not every kshatriya exercised a military calling.



Many kshatriya were authorised to take up a craft or trade rather than gaining their living as professional warriors. These families still retained the privileges accorded to their caste however, which included special forms of marriage which were their prerogative. In one of these, the man was allowed to carry off the woman for his bride, and the other consisted of a competition for a bride in which the chief event was an archery contest. Arjuna, Rama and Siddhartha Gautama all won their consorts in such tournaments.

Though they were always allied with Brahmins, at times the warriors competed with the them for control of the top of the social hierarchy. By the sixth century B.C.E., the heterodox movements of Buddhism and Jainism — both of which opposed Brahminical orthodoxy — were started by men of Kshatriya lineage: Siddhartha Gautama (later Buddha) and Vardhamana (later Mahavira).

Further symbolic importance is bestowed on the Kshatriyas in Indian literature. Up to the Gupta era (600 c.e.), the Kshatriyas learned Sanskrit and, to some degree, the scriptures. Amazingly, the Upanishads reveal instances of Kshatriya kings teaching Brahmins the highest wisdom. Both the Ramayana and Mahabharata are Kshatriya epics that cover the issue of kingly succession. Further, these epics highlight the two Kshatriya heroes Rama and Krishna, both recognized as avatars of Lord Vishnu.



The major branches of Kshatriya varna are Chandravanshi, claiming descent from Chandra, Suryavanshi, claiming direct descent from Ramachandra and descent from Surya, Agnivanshi, claiming descent from Agni, and Nagavanshi claiming descent from the Nâgas. The Suryavanshi lineage claim descent from Surya—god of the sun. All present-day Suryavanshis also claim descent from the Hindu God Rama, who was himself born into a Suryavanshi dynasty. The Chandravanshi lineage is one of the three lineages into which the Kshatriya caste of Hindus is divided. According to legend, the Chandravanshis are descended from Chandra, in the Lunar Dynasty or the Hindu Moon God.

The Yaduvanshi lineage are the major branch of the Chandravanshi lineage. The Yaduvanshis claim descent from Krishna, who in turn was born into a Chandravanshi dynasty. Several Indian castes such as Sainis, Rajputs of Bhati Clan, Jadaun Rajputs (Madhya Pradesh), and the Jats of Mathura/Bharatpur claim descent from the Yaduvanshi lineage. The Agnivanshi are people belonging to the Agnivansha. According to legend, they are descended from Agni, the Hindu God of Fire. The Agnivanshi lineage is one of the three lineages into which the Kshatriya caste of Hindus is divided.

In South India, inscribed on the walls of the Vaithheswaran temple, is the Story of Horsemen coming out of Agni Homam conducted by Jambhuuva Maharishi to protect the earth (from Vatapi and Mahi garrisonning the world)is called Vanniyar Puranam. The Head of these horsemen was Rudra Vanniya Maharaja,descendants of whose five sons are called Vannia Kula Kshatriyas, famous among whom is Pallava king Narasimha Varman.



Some Kshatriyas claim descent from the Nâga or the "serpent dynasty," and are called Nagavanshi. Some clans of Nair and Jat caste claim Nagavanshi descent. The Nagavanshi (or Nagabanshi) are known for ruling Chhotanagpur. Additionally, outside of India, the Ahom

*(Continuation on page 12)*



Hugs are the universal medicine.

# NATIONAL SPIRIT & PATRIOTISM

As youngsters, born in independent India, we haven't had the opportunity to see how our people toiled for a century to attain freedom. Most of us have not witnessed the four wars that were fought by our Armed forces in 1947, 1962, 1965 and 1971. Thus, we may not feel our eyes watering we hear Lata Mangeshkar's 'Aye Mere Watan Ke Logon', the song that immortalized the sacrifice of Indian soldiers on icy Himalayan peaks in 1962 and which brought tears to the eyes of Pt. Jawahar lal Nehru.

Our interest in reading documents about great freedom fighters and freedom struggle, if any, is also academic, as our generation fails to really connect to that era. That, however, does not mean that we are not mindful of the hard work of our countrymen, because of whom, we're living a dream life in a vibrant and growing India, which has created a niche for itself in the world. It's just that we do not identify with the spirit of freedom the way our elders may, because our relations with that era are not even second hand but third hand. Merely because of this disconnect we should not be classified as less patriotic. It only makes us patriotic in our own special way: the youth's way.

Had the youth lacked devotion for the nation, where would the Navy, Army and Air Force have got their new recruits from? Those who join the forces are ready to give their life and that too without asking for anything more than a remuneration to keep their family alive. Mind you, this remuneration is exactly same as the country pays to its Babus and Bureaucrats. While the whole country works only eight hours for that pay and gets paid overtime for every extra hour, it is they who work tirelessly 24 X 7, in adverse conditions and not even talk of overtime, so that their countrymen can have a good night's sleep, day after day. Without the youth, the defense would have been crippled with only oldies and vacancies plaguing the Armed forces. Since this sorrow situation hasn't materialized, one can safely conclude that the belief that today's youth is 'not patriotic' is nothing but a perception.

What would have happened of Indian culture, values, tradition and way of life had it not been due to joint effort of our parents and us youngsters. Our parents brought us up in a cultured environment where traditions and modernism go hand in hand. We the youth have retailed and nurtured the Culture and Values of being Indian, while borrowing certain things from foreign land which is attributed to our curiosity.

Dressing in western attire, talking in English, and having Mcdonalised our diet doesn't eat away our indiannesss. Macdonald or not, when it comes to idli-dosa, chicken tanduri or dal-bati we are most enthusiastic. You must understand that Mcdonalisation is part of being hep in the crowd. Even while we may be living in a foreign land, working on foreign shores and earning in foreign currency, our traditions are practiced with same fervor, if not more. In whatever foreign land we maybe in, our earnings are sent back to India, to help our families and also help the Indian economy grow with this added Forex capital.

Youth isn't selfish, though it may be portrayed so. We may be more 'me driven' but we also invert the 'm' often enough to become 'we driven'. On some planes we're a force that is hard to beat. Had we not been a collective bunch, Jessica Lal, Matoo and such other cases including the quota debate would not have become a mini uprising. On some other, we can outwardly look selfish and overtly driven by success, though it isn't so in reality. We would prefer to be indianised in competition, treating others as peers, but the globalization of Indian economy forces us to be excessively competitive; if I may say, competitiveness is forced on us. Rather than critcising us, one should sympathise with us because we are the victims of circumstances.

We youth don't claim to be saints. We do go wayward on certain counts, but the older generation has always been there to steer us away from them. Without the elders we youth would be like a 'rudderless' boat, just swaying in turbulent waters. What makes us killers of a sort is the fact that we're brought up the right way, as balanced individuals. Add to it the fact that no matter how low we may fall; our families would always support us and help us rise, which is typically an Indian phenomenon. The security of Indian 'family' system gives us the courage to move ahead and realize our individual dreams and our dreams for Indiabecause we fully well understand that we have a fall back option - our family.

The youth also has modern ways of celebrating Indian achievements. We take pride in cheering for India in every sports event with tricolour painted on our faces. We feel exhilaration in watching Aamir Khan in Rang De, and we feel the shivers while watching Ajay Devgan in Bhagat Singh. We feel overwhelmed when any Indian does genius feats. Our pulse races when we hear the National Anthem. We're filled with energy when the song 'suno gaur se duniya walon-buri nazar na hum pe dalo-chahe jitna zor lagalo-sabse aagey hongey Hindustani…'is played. We keenly track our industry and stock markets. We do this and so much more. We are patriotic, just that our ways of expressing it are different (read modern, perhaps even whacky).

We try to do things differently, we try to innovate, and we try to show our love in our own ways. We wish to ask, what more we can do to prove our patriotism? Do we scream our lungs out, or do we go out chanting patriotic songs in 'Prabhat Pheries' (morning marches), tell us what we can do to get out of our stereotype portrayal of being 'not patriotic'?

We've conquered the air, water and land, but we're yet to conquer every elderly Indian's heart. We don't want to be known as a bunch of selfish people, who're money-minded and just looking for some fun, but as individuals who're dedicated to the nation with the same affection that the generations before us were. Our methods and ways to make India the shining star (that it was in the past) may be different, but we share the same cherished goal and the vision for modern India with our elders.

We know we're making progress, but sincere efforts always pay off and the speed of progress shall become a typhoon in times to come. In the end 'Hum Honge Kamyab' (we shall succeed) in this race to balanced progress, and young Indians are here to make Indiaa winner as much our elders did in their times. And India shall be a winner, if you, our elders, put faith in us, support us in this endeavor and appreciate the efforts that are being done with due understanding that we converge for India. The situation isn't as bleak; there is plenty of light seen at end of this tunnel to progress. India is a country which has gone through multiple phases of ideological revolution. Our county has its pride in patriotism that has been deeply rooted through the spirit of belongingness to the country.

*(Continuation on page 12)*



Education is not preparation for life; education is life itself. a

# 7 Life Hacks You Can Learn From Mahabharat



**D.V. Raju**

Indian mythology is known for its grandeur and its emphasis on the goodness quotient. However, seldom we look at mythology as something that has practical lessons to make our life easier. Yes, you heard it right; we are talking about practical lessons from mythology. And what better way to look at one of the biggest epic available in Indian mythology: Mahabharat.

Mahabharat is known to be a tale of the victory of good over evil.

**When you are activated emotionally, don't trust yourself**

There are times when we are very submerged in emotions (mostly negative) and we take big decisions in that state of mind. Mahabharat teaches us how disastrous that can be. For example, when Pandu (*the father of Pandavas*) accidently killed a sage disguised as deer, he is filled with guilt and remorse. In that breath of guilt and remorse, he decides to quit his throne, kingdom & palace and live in forest. It's this decision which starts the main problem in the kingdom of Hastinapur and his brother Dhritrashtra (who is considered inefficient and insecure) who was earlier deemed misfit to be a king is given the throne, with no other option left.

Had Pandu not decided in his spell of guilt and remorse and let the emotional upheaval pass, things could have been different. If he would have taken considered the situation in a more stable emotional state, he would have been able to look at the situation objectively and realized that his elder brother may not be effective as a king. For the good of the people and his kingdom, he would have chosen to stay as king and opted for some other way as a punishment for himself (if he wanted to). If that would have happened, the story of Mahabharat could have been different.

So, the life hack we learn here is that when we are emotionally activated, we can't see clearly. Mahabharat teaches us not to trust ourselves in those moments and avoid taking any decisions in that state. Rather, just let it pass and when you are back to normal then look and contemplate the situation objectively and take whatever action and decision is required.

**Express yourself and do it lovingly**

One of the most important lessons that one can learn from this great epic is to express yourself, express what you feel and do it gently with loving gloves. At her 'Swayamvar', Draupadi (the wife of Pandavas) rejects Karna sighting his low caste. She chooses very harsh words and humiliates him so he is discouraged and does not participate in the process. She succeeds in her attempt but in the process creates such a hatred in Karna's heart that he is always burning in that fire to take revenge against her and humiliate her publicly in a similar fashion. Driven by that hatred and revenge, when he gets his chance in Duryodhan's court, he instigates the Kauravas in their act of humiliating Draupadi by disrobing her.

The life hack here is to express yourself lovingly. For whatever reason if Draupadi didn't want Karna to participate in her Swayamvar, she could have done the same in gentle words without humiliating him. If she would have spared him of the humiliation, he would not have been so driven by revenge to humiliate her in Duryodhan's court. So, remember express yourself but with love and gentle care.

**Use challenging times as preparation for a big victory**

Before the Great War begins, the Pandavas had to spend challenging 13 years in exile in a forest. If one looks at those thirteen years, one realizes that the Pandavas' victory would not have been possible without those years in exile. It was in the exile that they met many learned saints who shared their wisdom that came handy for the Pandavas during the Kurukshetra war. It was during this period when Arjuna acquires the best of his weapons that play a deciding role in them winning the war. It is in this exile Bhima learns the lesson of humility which keeps his head leveled during the war. There are many such things that Pandavas learned during their exile that brought them victory.

We can apply the same approach to challenging times in our life and look at what can we learn from that situation. If we can do that, we will come out victorious.

**Passion is the best teacher**

